జనవరి 22, 2014

# 2005 సంవత్సరానికి ముందు జారీ చేయబడిన బ్యాంక్ నోట్లను ఉపసంహరించుకోవటం - రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వివరణ

2005 సంవత్సరానికి ముందు ముద్రించబడిన బ్యాంకు నోట్లను 31-03-2014 తేది నుండి సర్క్యులేషన్ నుండి ఉపసంహరిస్తున్నట్లు ఈ రోజు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేసింది. 01-04-2014 నుండి ప్రజలు ఈ నోట్లను మార్చుకోవడానికి బ్యాంకులను సంప్రదించవల్సి ఉంటుంది. తిరిగి సమాచారం ఇచ్చే వరకు బ్యాంకులు ఈ మార్పిడి సౌకర్యాన్ని ప్రజలకు అందజేస్తారు. మార్కెట్ నుండి ఉపసంహరించుకుంటున్న ఈ నోట్లను ప్రజలు తేలికగా గుర్తించగలరని, ఎందువలనంటే 2005 సంవత్సరానికి ముందు జారీ చేయబడిన ఈ నోట్ల వెనుక భాగాన ముంద్రించిన సంవత్సరం ఉండదని తెలియజేయుచున్నారు. (ఈ క్రింది ఉదహరణను చూడండి).

2005 సంవత్సరానికి ముందు జారీ చేయబడిన ఈ నోట్లు ఇకపై కూడా చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు వివరణ ఇచ్చారు. దీని అర్థం బ్యాంకులు తమ ఖాతాదారులకు మరియు ఖాతా దారులు కాని వారికి కూడా ఈ నోట్లను మార్చుకునే సౌకర్యం కల్పించవల్సి ఉంటుంది. కాని 01-07-2014 తరువాత రూ. 500 ల, రూ. 1000 ల నోట్లను 10 కంటే ఎక్కవ మార్చుకోవాలంటే ఖాతాదారులు కాని వారు గుర్తింపు కార్డు మరియు నివాస ధృవీకరణ పత్రాలను నోట్లను మార్చుకోదలిచిన బ్యాంకు శాఖకు సమర్పించవల్సి ఉంటుంది.

ఈ విషయమై ప్రజలు అందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నారు. పై నోట్లను సర్క్యులేషన్ నుండి ఉపసంహరించడములో ప్రజలు పూర్తిగా సహకరించ వలసినదిగా రిజర్వు బ్యాంక్ వారు కోరుచున్నారు.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన : 2013-2014/1472